# వేగవంతంగా సుందరీకరణ పనులు




# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట


సోమవారం | 05 మే, 2025 | పేజీలు : 06


# "భారీ ఈదురు గాలులతో వర్షం బీభత్సం"

ఆకాల వర్షంతో రైతుల కష్టాలు
తడిసిన ధాన్యం..
వసతులులేని కొనుగోలు కేంద్రాలు



**ప్రజాక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** భారీ ఈదురు గాలులతో కూడిన వర్షానికి ఉమ్మడి మద్దూరు ధూల్మిట్ట మండలాల్లో తీవ్రనష్టం వాటిల్లీంది. కోత దశలో ఉన్న వరి, మొక్క జొన్న,మామిడి, కూరగాయల పంటలకు భారీ నష్టం సంభవించింది. ఆదివారం మండలంలో ఈదురు గాలులతో  చిరు వ్యాపారులు వేసుకున్న రేకుల షేడ్లు కుప్పకూలగా, వృక్షాలు విరిగి పడి విద్యుత్‌తో పాటుగా రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రైతులకు ఆరుగాలం కష్టపడిన శ్రమకు తగిన ఫలితం లేదు. రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన పంట చేతికి దక్కుతందనే ధీమా నేడు అసలే లేదు. అయినా రైతన్న మాత్రం తాము నమ్ముకున్న భూమిలో వ్యవసాయం చేస్తూ దేశానికి అన్నం పెడుతున్నాడు. ఓవైపు అతివృష్టి, మరోవైపు అనావృష్టి, మధ్యలో ఇలాంటి అకాల వర్షాలతో ప్రకృతి అన్నదాతలకు దిక్కుతోచని పరిస్థితులను తెస్తున్నాయి. ఆదివారం సాయింత్రం నుండి మెదలైన ఈదురు గాలులు భారీ బిభత్సంను సృష్టించాయి. దీనికి తోడుగా వర్షం జతకలసి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యంపై కప్పిన పరుదలు,  పలు గ్రామాల్లో ఇంటి పైకప్పులు సంక్రాంతికి ఎగురవేసే (పతంగులు) గాలిపటాలుగా మారాయి. ఈ వర్షానికి ఉమ్మడి మద్దూరు, ధూల్మిట్ట మండలాలలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం మరియు ధాన్యం బస్తాలు తడిసి ముద్దయ్యాయి. కొనుగోలు కేంద్రంలలో కనీస వసతులు కల్పించక పోవడంతో నిర్వహకుల నిర్లక్ష్యం ఇలా మరోసారి బయట పడింది. కనీసవసతులు కల్పంచలేక పోయారని దింతో తాము (రైతులు) తీవ్రంగా నష్టపోతున్నామని అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం సాయింత్రం ఆరు గంటల ప్రాంతంలో విపరీతమైన ఈదురగాలులతో కూడిన భారీ వడగండ్ల వర్షం రైతులకు కన్నీళ్లను మిగిల్చింది. కోతకు ఉన్న వరి చాలా చోట్ల నేల వాలింది. మామిడి తోటల్లో కాయలు నేల రాలడంతో రైతన్నలు కన్నీరు పెడుతున్నారు. ఓ వైపు రైతులకు ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు రైతుల సంక్షేమం కోసం పదేపదే ఆదేశాలు జారీ చేస్తుంటే... ఒక్కో ధాన్యం కేంద్రల వద్ద కేంద్రాల నిర్వహకులు అనేక సాకులతో తమ ధ్యాన్యంను కొనుగోలు చేయక పోవడంతో ఇలా ఇబ్బందులకు గురౌతున్నామని ఆందోళన వ్యక్తం చెస్తున్నారు. మరో వైపు దలారి వ్యవస్తను రూపుమాపడానికే ప్రభుత్వ కొనుగోలు సేంటర్లను ఏర్పాటు చేసి ధాన్యం ను కొనుగోలు చేస్తున్నారు అనుకుంటే, వాటిని కిందిస్తాయి తూకాల్లో ఒక్క బస్తాకు ఐదు నుండి పది కిలోల వరకు ఎక్కువ మొత్తంలో ధాన్యం దండుకుంటున్నారని, ఐనా పోతే పోని అనుకుంటున్నా 15లోపు మ్యాచింగ్ వచ్చిన, మ్యాచింగ్ పేరుతో రైతులు ఐకేపి, సహకార సంఘం ధాన్యం కొనుగొలు కేంద్రాల మోసాలను మరోసారి రైతులు బయటపేట్టారు. ఇలాంటివి పునారావృతం కారాదని ఉన్నత స్థాయి అధికారులు, నాయకులు పలుమార్లు హెచ్చరించినా... కిందిస్థాయిలో వారి శాఖ పనితీరులో మార్పు రావడం లేదని అన్ని గ్రామాల రైతులు తమ గోడును వెళ్లబుచ్చుతున్నారు. తాము ఆరుగాళ్లం కష్టించి



పండించిన ధ్యాన్యం పండించిన నేడు కొనుగోళ్లు కేంద్రాల నిర్లక్ష్యంతో నీటి పాలు ఔతున్నాయని కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఏది ఎమైనా పండించిన రైతు గోస దండుకునే దళారులకు, మిల్లర్ల ఓనర్లకు ఏం తెలుస్తుంది. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద చూపాలని, మరోసారి ఇలా కాకుండా చూడాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# నేడు సిపిఐ 8వ మండల మహాసభలు

## హాజరుకానున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో సిపిఐ 8వ మండల మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంఎల్ఏ చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపెల్లి శ్రీనివాస్ రావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ముల్కనూర్ శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే మహాసభలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. భూపోరాటంలో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, అసంపూర్తిగా వున్న దేవాదుల, గౌరవెల్లి ప్రాజెక్టుల పూర్తి, రైతాంగానికి రూ. 2లక్షల రుణమాఫీ, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీల అమలు, స్వామినాథన్ కమీషన్ సిఫారసుల అమలు, జాతీయ ఉపాధి హామీ పనిదినాల పెంపు డిమాండ్లతో మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# హన్మకొండలో ఎగ్జిబిషన్ ప్రారంభం



వివరాలు మెయిన్‌లో...

# జిల్లాలో నీట్ పరీక్ష ప్రశాంతం

## పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**ప్రజాపక్షం/హనుమకొండ:** జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలలో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మొత్తం 4680 మంది గాను 4574 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. 106 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. నీట్ పరీక్షకు హాజరైన అభ్యర్థుల హాజరు శాతం  97.73 గా నమోదయింది. జిల్లాలో అత్యంత పకడ్బందీగా నిర్వహించిన ఈ పరీక్ష  మధ్యాహ్నం రెండు  నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సాగింది. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య రెండు పరీక్ష కేంద్రాలను  సందర్శించారు. కాజీపేట మండలం కడిపికొండ శివారులోని పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయ, సుబేదారిలోని  యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాలలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్ష కేంద్రాలలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు బాలరాజు, నవీన్ కుమార్, ఇతర అధికారులతో పాటు  పరీక్ష కేంద్రాల సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ పోచమ్మ గుడి నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/సంగెం :** మండలం ఎల్గూర్ స్టేషన్ గ్రామ పంచాయతీ లో ఉన్న దుర్గమ్మ గుడి,హనుమాన్ గుడి మరియు పోచమ్మ గుడి దేవాలయ కమిటీ చైర్మన్ గా Dr. రమేష్ నాయక్ గుగులోతు ను ఏకగ్రీవంగా ఎన్నోకోవడం జరిగింది.పదవి కాలం ఐదు సంవత్సరాలు . గౌరవ అధ్యక్షులు జిజుల సమ్మయ్య గౌరవ ఉపాధ్యక్షులు మోహన్ నాయక్ , కన్వీనర్ గా రమేష్ నాయక్, కో కన్వీనర్ గా గూగులోతు మహేందర్ నాయక్, కోశాధికారి వెంకన్న నాయక్, ఆర్గనైజర్ కమిటీ సభ్యుడిగా శాఖపురి రత్నాకర్, కల్చరల్ కమిటీ సభ్యులుగా ప్రవీణ్ నాయక్, మురళి నాయక్ కమిటీ సభ్యులుగా బాణోత్ వీరన్న, బొంద్య, వీరన్న, సక్రు, కేబి రమేష్, తేజావత్ వెంకన్న, సురేందర్, వెంకటేష్, హరిలాల్ శివశంకర వరప్రసాద్, అనిల్, రాజు, రాను, బొజ్జ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నీట్ పరీక్ష

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ జిల్లాలో నీట్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. జిల్లాలో రెండు సెంటర్లు ఏర్పాటు చేయగా రెండు సెంటర్లలోనూ నీట్ పరీక్షను ప్రశాంతంగా నిర్వయించారు. 582 మంది విద్యార్థులకు గాను 561 మంది విద్యార్థులు హాజరయ్యారు. 96.39 శాతం హాజరైనట్లు పరీక్షల నిర్వాహకులు తెలిపారు. 582 మందికి 561 మంది హాజరు కాగా 21 మంది గైర్హాజర్ అయ్యారు. ఏబివి కళాశాలలో 504 మందికి గాను 485 మంది హాజరు కాగా పెంబర్తి సెంటర్‌లో 78 మందికి 76 మంది హాజరయ్యారు. ఎబివి కళాశాలలో 42 మంది ఎంజిపిలో 7 మంది ఇన్విజిలెటర్లను ఏర్పాటు చేశారు. పరీక్షలు 2 గంటలకు ప్రారంభం కానుండగా 1.30 గంటలకే పరీక్షల కేంద్రం గేట్లు మూసివేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నీట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

# నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పోరాడాలి

## ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్




**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి:** కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులపై చేసే దాడికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం వరంగల్ ఉమ్మడి జిల్లా భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) నిర్మాణ జనరల్ బాడీ జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ అధ్యక్షతన నగరంలోని పోచమ్మ మైదానం విజ్‌డమ్ జూనియర్ కాలేజీలో జరిగింది. ఈ సందర్భంగా ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ దేశంలోని బడా కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నదన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లు మార్చడమే కాక గతంలో ఉన్నటువంటి రోజుకు ఎనిమిది గంటల పని దినాన్ని తీసివేసి 12 గంటల పని దినాలుగా మారుస్తుందని ఆయన అన్నారు. కార్మిక వర్గం తమ హక్కులను సాధించుకొనుటకు విశాల కార్మిక ఉద్యమాల నిర్మాణంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ జనరల్ బాడీ లో పలు తీర్మానాలు చేశారు కేంద్రం ఆదివాసులపై మారణ హోమం చేస్తున్న ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఈనెల 20న జరుగు దేశ వ్యాప్త పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్మానించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గంగుల దయాకర్, ఉపాధ్యక్షుడిగా సిహెచ్ నర్సింగ్గం, బరిగెల కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎలకంటి రాజేందర్, సహాయ కార్యదర్శులుగా బండి కుమార్, బన్న నర్సింగం, కోశాధికారిగా గొర్రె ప్రదీప్ లతోపాటు 15 మంది జిల్లా కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచర్ల బాలరాజు, పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగుల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఏ రంగంలోనైనా ధైర్యంగా అడుగు వేయాలి




**ప్రజాపక్షం/ నర్సంపేట :** విద్యార్థులు ఏ రంగంలోనైనా ధైర్యంగా అడుగు వేయాలని, ఎంచుకున్న రాణించేందుకు కృషి చేయాలని నర్సంపేట టౌన్ సీఐ రఘుపతి, నర్సంపేట పురపాలక క మిషనర్ నాగరాజు లు అన్నారు. నర్సంపేట పట్టణంలో జన విజ్ఞాన వేదిక వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ఉచిత వేసవి శిబిరం ఆదివారానికి మూడవ రోజుకు చేరింది. ఈసందర్భంగా వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు అనే అంశాలపై అవగాహన, సాంస్కృతిక భాగంలో భాగంగా నృత్యాలపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ శిబిరంలో వారు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఈ రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలలో మూఢనమ్మకాలపై, ఇతర సామాజిక అంశాలపై చైతన్యం కలిగించడంలో ఎంతో ముందున్నారన్నారు. ప్రతి పౌరుడు ఇలాంటి సామాజిక రుగ్మతలపై పోరాడే జేవివి లాంటి సంస్థలకు సహాయ సహకారాలు అందిస్తూ సమాజంలో మార్పు తీసుకురావాలన్నారు. ప్రతి విద్యార్థి ఆలోచనతో కూడిన మాటలను వ్యక్తపరుస్తూ, ఆ మాటలకు అనుగుణంగా దాన్నే అభిరుచిగా మలుచుకొని లక్ష్యాన్ని చేదించాలన్నారు. మహానుభావుల అడుగుజాడల్లో నడుస్తూ మంచి పౌరులుగా ఎదగాలన్నారు. ఈకార్యక్రమంలో మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మోహన్ రావు,జెవివివరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ సుధాకర్, గౌరవ అధ్యక్షులు పెండం భాస్కర్, నర్సంపేట మండల ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**ప్రజాపక్షం/నెక్కొండ:**1976–77సంవత్సరంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో 49 సంవత్సరాల కిందట విద్యాభ్యాసం నేర్చుకున్న విద్యార్థిని, విద్యార్థులు, వరం గల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం లోని వాసవి కన్యకాపరమేశ్వరి ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. గతించిన గురువులను తోటి విద్యార్థులకు మొదటగా మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆనాటి గురువు రాజయ్య మాస్టారును పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పాదపూజ చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దేసూ కుమారస్వామి, ఇనుముగాల వెంకట్ రెడ్డి, దేనికెనా రాజేందర్, (నటరాజ్ ఫోటో స్టూడియో) గుడిపూడి నవీన్ రావు, గర్నెపెల్లి ప్రతాపరెడ్డి, మంచిక దుర్గ స్వామి, గర్నెపెల్లి సమ్మిరెడ్డి,వసంత కుమారి, ఉమాదేవి, వెంకటేశ్వర్లు, నాల్ల నరసయ్య, గోవర్ధనగిరి మురళీధర చారి, నల్లమస వెంకటేశ్వర్లు, యాసం పెద్ద కుమారస్వామి, ఉడుగుల బిక్షపతి (ఐలయ్య), యసం చిన్న కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో 1994–95 సంవత్సరంలో నెక్కొండ హైస్కూల్లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నెక్కొండ మహేశ్వర గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వారి మధురస్మృతులను గుర్తు చేసుకొని, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులతో కలిసి తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాకలపాటి రవిబాబు, బానోత్ కైలాష్, పలుసం పూర్ణచందర్ (పత్రికా విలేకర్) కందిక చెన్నకేశవులు (ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నెక్కొండ మండల సిపిఐ కార్యదర్శి) కవితల అధ్యక్షతన నిర్వహించగా అధ్యాపకులు రాజశేఖర్, వై.గిరీధర్, ఆనంద్ కుమార్, తిరుపతి రెడ్డి, గటిక మల్లయ్య, యాదవ రెడ్డి, రాజమౌళి, సదానందం, అధ్యాపకులు ముఖ్యఅతిథిగా విచ్చేయగా కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వారికి పూల వర్షంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో కుడికాల ప్రదీప్, దాసరినాగరాజు, చల్ల వినయ్ రెడ్డి, ఎండి అఫ్జల్ ఖాన్, తురాయి రాజేంద్రప్రసాద్, స్కైలాబ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటి హాల్ లో ఆదివారం 2005–2006 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు సుమారు 20 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై చేరుకోని వారి బాల్య జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఆటపాటలతో ఆహ్లాదంగా గడిపారు. ఉపాధ్యాయులకు విద్యా ర్థిని, విద్యార్థులు పూలమాల వేసి శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... మీ అందరిని చూస్తుంటే మాకు గత 20 సంవత్సరాల వయస్సు గుర్తొస్తుందని, పదవ తరగతిలో ఎవరెవరు అల్లరి చేసేవారు. క్రీడల్లో రాణించేవారు, చదువులలలో ముందుండేవారు వెనుక ఉండే వారి గురించి కబుర్లు చెప్పారు. దీంతో ఒక్కసారిగా 20 సంవత్సరాల క్రితం వయసుకు వెళ్ళినట్లు అయిందని విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు సుమారు 50 మంది పాల్గొన్నారు.

# స్మార్ట్ ఫోన్లతో జీవితాలు తారుమారు

## యువత తస్మాత్ జాగ్రత్త ..సీఐ సన్నాయిల శ్రీనివాస్





**ప్రజాపక్షం/నెక్కొండ:** ప్రస్తుతం నేటి యువత జాగ్రత్తగా ఉండాలని వరంగల్ జిల్లా నెక్కొండ సిఐ సన్నాయిల శ్రీనివాస్ అన్నారు. శనివారం రాత్రి మండలంలోని పనికర లో వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు గ్రామంలో పోలీస్ జాగృతి వారు నిర్వహించిన కళ ప్రదర్శనలో పాల్గొన్నా సిఐ సన్నాయిల శ్రీనివాస్ మాట్లాడుతూ, గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్లైన్ గేమ్, లతో యువత జీవితాలు నాశనమే అవుతున్నాయని అందుకోసమే సిపి ఆదేశాలతో గ్రామాల్లో ప్రజలను చైతన్య పరచడం కోసం ఈ అవగాహన ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. గంజాయి అమ్మిన, సేవించిన, ఆన్లైన్ గేములు ఆడిన, బాల్య వివాహాలు జరిపిన, వెంటనే పోలీస్ శాఖ సమాచారం ఇవ్వాలని, అలాగే ఎవరికి ఏ సమస్య వచ్చినా 19, 30 నెంబర్ కు కాల్ చేసి వారిని ఆశ్రయించాలని ఆయన అన్నారు. అలాగే తల్లిదండ్రులు కష్టించి మాలాంటి జీవితాలు మా పిల్లలకు వద్దనే ఆశతో అప్పులు చేసే, కూలీ చేసి, పిల్లల్ని పై చదువుల కోసం నగరాలకు పంపిస్తారు. కానీ వారి మంచి చెడులు బాగోగులు చదువు విధానం నిత్యం ఎవరితో ఉంటున్నారు, అని చూడరు. ఇది గమనించి తల్లిదండ్రులు వారిని ఎప్పుడూ కనిపెడుతూ ఉండాలని లేని యెడల వారు చెడు దారిలో వెళ్లే ప్రమాదాలు పొంచి ఉన్నాయని ఆయన హెచ్చరించారు. ఎవరైనా మీకు ఫోన్ చేసి మీ పిల్లలు అరెస్ట్ అయినారని మీపై కేసు అయిందని మీకు లక్షల రూపాయల బహుమతి వచ్చిందని ఓటీపీ చెప్పమంటే ఎవరికి చెప్పకూడదని అలా చెబితే మీ పూర్తి వివరాలు బ్యాంకులో ఉన్న డబ్బులు మొత్తం ఖాళీ అవుతాయని ఆయన గుర్తు చేశారు. పదవ తరగతి వరకు ఆడపిల్లలను చదివించి పై చదువులకు పంపకుండా భయపడి చిన్నతనంలోనే వివాహాలు చేయడం వల్ల వారికి సంతానం కలిగి ఆరోగ్యాలు క్షీణించి మృత్యువాత పడుతున్నారని, బాల్య వివాహాలు చేయకూడదని ఆయన అన్నారు. నిత్యం మన జీవితాల్లో ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు చేయ కూడదంటూ, చట్ట పరిధిలోకి వచ్చే విషయాలను కళాబృందం ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నెక్కొండ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ అక్బర్ పాషా, కానిస్టేబుల్ సాంబయ్య, హోంగార్డు చిమ్న నాయక్, లతోపాటు కళాబృందం ఏఎస్ఐ నాగమణి, హెడ్ కానిస్టేబుల్ విలియం, వెంకటేశ్వర్లు, రత్నయ్య, నారాయణ, పుల్ సింగ్, శ్రీనివాస్, విక్రమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో ప్రమాదపు అంచున ప్రజాస్వామ్యం

ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**ప్రజాపక్షం/నర్సంపేట:** మోదీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదం అంచున నిలిచిందని, భారత రాజ్యాంగ పరిరక్షించి దేశాన్ని కాపాడడానికి, వినాశన కర విధానాలను వ్యతిరేకిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు కార్యకర్తల కృషి చేయాలని ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ కార్యదర్శి పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలను సమీకరించి ఎక్కడికక్కడ పోరాటాలు చేపట్టాలని కోరారు.ఆదివారం ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం లౌకిక ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చి నియంతృత్వ పోకడలతో మతం పేరుతో రాజకీయాలు చేస్తూ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ప్రజలపై భారాలు వేస్తున్నారని, నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తూన్నారని దేశభద్రతను, ప్రజలను కాపాడడం విఫలం చెందుతున్నారని, అందుకు ప్రత్యక్ష నిదర్శనమే పహల్గాంలో పర్యటకులపై ఉగ్రవాదుల దాడి అన్నారు. అలాగే వ్యవసాయక దేశాన్ని కార్పొరేట్ దోపిడీ దేశంగా మార్చివేశారని, రైతుల, కూలీల కార్మిక హక్కులు కాల రాశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితిలో బిజెపి మోదీ పాలన నుంచి దేశాన్ని కాపాడడానికి క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, కుసుంభ బాబురావు, నాగెల్లి కొంరయ్య, డివిజన్ నాయకులు కేశెట్టి సదానందం, గాజుల వెంకటయ్య, ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ మాసుక్, ఏఐఎఫ్డిఎస్ జిల్లా నాయకుడు మార్త నాగరాజు లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఈ ప్రాంత రైతులు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు సూచించారు. ఆదివారం భూపాలపల్లి మండలం కొంపల్లి, గుడాడుపల్లి తో పాటు భూపాలపల్లి మున్సిపాలిటీ పరి ధిలోని కాశీంపల్లిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేం ద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అదేవిధంగా, కాశీంపల్లిలో కొత్తగా ఏర్పాటు చేసిన రెండు బోరు మోటార్లను స్విచ్ఛాన్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ మెంబర్ సుంకరి రామచంద్రయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, ఆయా గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు జరగాల్సిన అర్చక పరీక్ష వాయిదా

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** హైదరాబాద్ దేవాదాయ,ధర్మదాయ కమీషనర్ కార్యాలయంలో సోమవారం (నేడు) జరగాల్సిన అర్చక రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూలను అనివార్య కారణాల వల్ల రద్దు చేసి వాయిదా వేసినట్లు ఆలయ ఈఓ మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి ప్రకటించే తేదీని అభ్యర్థులకు సమా చారం అందించనున్నట్లు ఆయన తెలిపారు.

# చరిత్రాత్మక నిర్ణయాలు ప్రధాని మోడీకే సొంతం

కులగణన నిర్ణయంపై మోడీ ఫోటోకు బిజెపి నేతల పాలాభీషేకం



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకొని అమలు చేయడంలో ప్రధాని నరేంద్ర మోడీని మించిన నాయకుడు దేశంలో లేరని బిజెపి నాయకులు అన్నారు. ఆదివారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేడ్కర్ సెంటర్‌లో కేంద్రం కులగణన నిర్ణయం నేపథ్యంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్ అధ్వర్యంలో మోడీ ఫోటోకు పాలాభీషేకం చేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 60ఏండ్లు పాలించిన కాంగ్రెస్ దేశంలో కులగణన చేపట్టలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కుల, జన గణన చేసేందుకు సంచలన నిర్ణయం తీసుకుందన్నారు. దీనితో దేశంలోని అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృధ్వీరాజ్, జిల్లా నాయకులు ఊసకోయిల కిషన్, మండల నాయకులు దొంగల వేణు, కంకల సదానందం, సిద్దమల్ల రమేష్, గంప సురేష్ మహిళ మోర్చా నాయకురాలు అంబీరు కవిత, ములుగు సంపత్, ఐత సాయి, దొంగల రాణా ప్రతాప్, కాలేరు వికాస్, ముద్దసాని వీరన్న, బొల్లంపెల్లి శ్యామ్, గద్ద రాజేందర్, సింగం రాజేందర్, రచ్చ జ్ఞానేశ్వర్, అఖిల్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# కులోన్మాదులపై కఠిన చర్యలు తీసుకోవాలి

ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు




**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** దళితులపై దాడి చేస్తున్న మత, కులోన్మాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు మాట్లాడుతూ చేర్యాల మండలం, వేచరేణి గ్రామంలో దళిత సామాజిక వర్గానికి చెందిన బుడగ జంగాల వ్యక్తిపై కొంతమంది దుండగులు మత సంఘాల వ్యక్తులు కలిసి విచక్షణ రహితంగా నడిరోడ్డు మీద బట్టలు విప్పి దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గోదావరిఖనిలో సైతం ఒక యువకుడిని భయభ్రాంతులకు గురిచేసి బహిరంగంగా ముక్కు నేలకు రాయించడం అత్యంత హేయమైన చర్య అన్నారు. మానవ హక్కులను, దళిత హక్కులను కాలరాస్తూ దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తు మతోన్మాదంతో, కులన్మాదంతో విచక్షణ రహితంగా దాడులకు పాల్పడుతున్న దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చట్టాలపై సమాజంలో అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

**దేశ భవిష్యత్తు కోసం పునాదులుగా నిలవాలి**

**సమాజసేవకర్త ప్యాట రవి**



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా, దేశ భవిష్యత్తు కోసం, పునాదులుగా నిలవాలని, సమాజ సేవాకర్త ప్యాట రవి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో, యువత డ్రగ్స్, బెట్టింగ్ యాప్, పలు కార్యక్రమాలకు బానిస కాకుండా, యువత సక్రమ దారిలో నడిచేతనకు, గ్రామ ప్రజల సహకారంతో, రవి ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా గట్ట గల్ల సంజీవ, కళాబృందంచే, యువత చెడువాలవాట్లకు బానిస కాకుండా, సంజీవ పాటల రూపంలో గ్రామంలోని ప్రజలకు, కళ్ళకు కట్టినట్టుగా, పాటలను ఆలపించి, ప్రజలను ఆకర్షించుకున్నారు. అనంతరం రవి మాట్లాడుతూ, సమాజంలో, యువత మంచి మార్గాలు నడిచేతందుకు, ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు ప్రవేశపెట్టిన, యువత చెడు మార్గంలోని వెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారని వారు అన్నారు. యువత సమాజంలో గొప్ప పేరు తెచ్చుకోవాలంటే, బాగా చదువుకొని, ప్రపంచానికి గుర్తుండేలా, మంచి విషయాలు నేర్చుకొని, గ్రామానికి ఉపయోగపడే పనులను చేస్తే గ్రామం గుర్తించి, గుర్తించుతున్నారు. మన గ్రామంలో యువత చెడు మార్గంలో నడవకుండా, గ్రామ ప్రజలు, తమ యొక్క బాధ్యత తీసుకొని, యువకులు డ్రగ్స్ , మత్తు పదార్థాలకు, దూద వ్యసనాలకు అలవాటు పడకుండా, మనమందరం బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉన్నదని, కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రాగల్లఉపేందర్, ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు, శ్రీశైలం, ఏదునూరి వీరన్న, గవ్వల మల్లేశం, కుంటి రామచందర్, ప్యాట రాజు భాగ్యలక్ష్మి, గువ్వల రవి, జోగు (చింటు) కిరణ్, వెంకటేష్, చెన్నూరి మల్లేష్, జుట్టు రాకేష్, బోయిని యాకన్న, సాంస్కృతిక కళాబృందం, గడ్డం రాజు, నక్క యాకయ్య, కొత్తపల్లి శంకర్, గ్రామ ప్రజలు, నక్క యాదయ్య, మల్లయ్య, మల్లారెడ్డి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రాం నర్సింహారెడ్డి డీసీసీ అధ్యక్షుడు కావాలంటూ చర్చిలో ప్రార్థనలు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం 55వ డివిజన్ నాయకులు ఆదివారం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. హన్మకొండ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉన్న పింగిలి వెంకట్రాం నర్సింహారెడ్డికి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వాలని 55వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంఘాల ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో పెంతకోస్తు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ బెన్హర్ వెంకట్రాంనర్సింహారెడ్డికి అధ్యక్ష పదవి దక్కాలని ఆ ప్రభువుకు ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ అధ్యక్షుడు సంఘాల ప్రేమ్‌కుమార్, డివిజన్ కార్యదర్శి సంఘాల పరమేశ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సంఘాల రవి, కాంగ్రెస్ నాయకులు సంఘాల యాదగిరి, కొండ పలకల భాస్కర్, పెంతకోస్టు సంఘ పెద్దలు పెండ్యాల వీనస్ రాజ్, సంఘాల పాల్, సంఘాల క్రాంతికుమార్, కొలిపాక సామేల్, జట్టి రాజు, ఆరూరి రమేశ్, చర్చి స్త్రీల సమాజం ప్రార్థనలో పాల్గొన్నారు.

# పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే ఉపేక్షించం



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** కాంగ్రెస్ పార్టీని దిగజార్చే విధంగా వ్యవహరిస్తున్న కొందరు నాయకులను పార్టీ నుంచి బయటకు పంపాలని గట్ల నర్సింగాపూర్ అన్నారు. ఆదివారం గ్రామశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఆది వారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ కార్యకలపాలకు విరుద్ధంగా బొల్లంపెల్లి కాం తారావు, అంబాల రాజ్ కుమార్, బొల్లంపెల్లి రాజయ్య పనిచేస్తున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలను తాము చెప్పినట్లు వినాలని బెదిరిస్తున్నట్లు చెప్పారు. వారిని పార్టీ నుంచి పార్టీ చేపట్టే కార్యక్రమాల నుంచి బహిష్కరించాలని కాంగ్రెస్ గ్రామశాఖలో చర్చించి నిర్ణయించినట్లు తెలిపారు. పార్టీ వ్యతిరేకుల వ్యవహారం పై నాయత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఇందులో గట్లనర్సింగాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు గూళ్ల పూర్ణచందర్, మండల నాయకులు పొన్నాల మురళి, బొల్లంపెల్లి ప్రకాష్, సట్ల మధు, రంగు మణిదీప్, మాడుగుల అమర్, బొల్లంపెల్లి రంజిత్, పెద్దబోయిన హరికృష్ణ, నగరబోయిన నాగరాజు, బొల్లంపెల్లి సంజీవ్, కుక్కమూడి స్నేహలత ఉన్నారు.

# స్వేరో నెట్‌వర్క్ జిల్లా ఇసి నెంబర్‌గా జై భీమ్ రామ్మోహన్

**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన జై భీమ్ రామ్మోహన్ ను ములుగు జిల్లా స్వేరో నెట్వర్క్ ఈజీ నెంబర్ గా స్వేరో నెట్వర్క్ జిల్లా అధ్యక్షురాలు వీరబోయిన విజయలక్ష్మి ఆదివారం నియమించడం జరిగింది. నియమాకం అనంతరం జై భీమ్ రామ్మోహన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంత గొప్ప బాధ్యతను నాకు అప్పగించిన జిల్లా అధ్యక్షురాలు వీరబోయిన విజయలక్ష్మి వారికి ధన్యవాదాలు ఎంతో మంది పేద విద్యార్థుల జీవితాలను ఉన్నత శిఖరాలకు చేర్చి ఇంకా ఎంతో మంది పేద విద్యార్థుల జీవితాలను ఉజ్వల భవిష్యత్తు అందించాలనే గొప్ప ఆశయం కలిగిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వారి గొప్ప లక్ష్యంతో స్థాపించిన స్వేరో నెట్వర్క్ సంస్థలో నేను నియమాకం కావడం గర్వంగా ఉంది. స్వేరో నెట్వర్క్ ఈ ములుగు పరిసర ప్రాంతంలో నాలుగు దిశల వ్యాపించే విధంగా స్వేరో నెట్వర్క్ లో నేను పని అభివృద్ధి దిశలో నడిపిస్తానని తెలియజేసారు.

# కనీస వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలి

29 కార్మిక చట్టాల కోసం పోరాడాలి

సిఐటియూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి




**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** 29 కార్మిక చట్టాల కోసం పోరాడాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి అన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త కాసం పుల్లయ్య షాపింగ్ మాల్ యజమాని ఓం నమశివాయకి మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని సిఐటియూ ఆధ్వర్యంలో షాపింగ్ మాల్ గుమస్తాలు, జనతా సేల్ షాపింగ్ మాల్‌లో సమ్మె నోటీసు ఆదివారం అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ కాసం పుల్లయ్య షాపింగ్ మాల్‌లో పనిచేస్తున్న గుమస్తా కార్మికులు వరంగల నగరంలో 1500 మంది వరకు పనిచేస్తున్నారని, కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నందున మే 20న జరుగు సమ్మెలో పాల్గొంటామని హామీ ఇచ్చారు. ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్ ఎనిమిది గంటల పని దినాలు అమలు చేయాలని పని భద్రత కల్పించాలని మహిళా కార్మిక సోదరులకు కనీసం వసతులు వేతనాలు పెంచాలని పలు డిమాండ్లను అమలు చేయాలని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మే 20న జరుగు సమ్మెకు కార్మిక సోదరులందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాపు రామస్వామి, జి జగదీశ్వర్, జి రాజు, కె బాబురావు, కృష్ణమూర్తి, మెరుగు రాజశేఖర్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో భగీరథ మహర్షి జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లాకలెక్టరేట్‌లో భగీరథ మహర్షి జయంతి వేడుకలు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ వాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భగీరథ మహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, సిబ్బంది శ్రీనివాస్, సాగర్, ఉప్పర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జనగణన, కులగణన చరిత్రాత్మక నిర్ణయం

మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి మండలాధ్యక్షుడు



**ప్రజాపక్షం/ఖానాపూర్:** దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర మంత్రి మండలి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం చాలా గొప్పదని బిజెపి ఖానాపూర్ మండలాధ్యక్షుడు రాధారపు అశోక్ అన్నా రు. ఆదివారం మండల కేంద్రంలో బిజెపి కమిటీ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కులగణన, జనగణన చేపడతామని ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమని, కులగణనలో దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరుతుందన్నారు. కేంద్రం నిర్ణయానికి ప్రజలు, మేధావులు హర్షం వ్యక్తం చేస్తుంటే కాంగ్రెస్ మాత్రం ఈ విజయం తమదే అంటూ గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. 60 ఏండ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ కులగణన ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టే కులగణన, జనగణనలో ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఉండే భారతీయులందరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కలకోటి సహదేవ్, అనబత్తుల విజయ్, ఉపాధ్యక్షులు మండవ నరేష్, కోడిమ్యాల యాకస్వామి, మండల కోశాధికారి మండవ కనకదుర్గ, సామ మల్లారెడ్డి, లింగబత్తుల యాకస్వామి, నార్లాపురం పాపయ్య, కోయేటి శ్యామ్, షేక్ ఖలీల్, బానోత్ అనిల్, నరగొని సాయి, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కోమ్మాలు నాయక్



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకలు పంజరబోయిన శ్రీను కుమారుడు పంజరబోయిన పృథ్వీ రాజ్ కుమార్తె పుట్టిన రోజు వేడుకకు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కోమ్ములునాయక్ గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి తో కలిసి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎండి రసూల్ మండల కార్యదర్శి సూర గంగయ్య యూత్ నాయకలు షాజహాన్ సీలిం పాల్గొన్నారు.

# 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

సిఐటియూ రాష్ట్ర కార్యదర్శి బి మధు




**ప్రజాపక్షం/ములుగుప్రతినిధి :** కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసనగా 4 లేబర్ కోడ్‌ల రద్దు కోరుతూ కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని జాతీయ రాష్ట్ర కార్మిక సంఘాల ఇచ్చిన పిలుపు మేరకు మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియూ రాష్ట్ర కార్యదర్శి బి మధు కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం సిఐటియూ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన మధు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తున్నదని విమర్శించారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ, ట్రాన్స్‌ఫోర్ట్ రంగం లాంటి కార్మికులకు కనీసం సంక్షేమ బోర్డు ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాడ్ చేశారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాల క్రితం సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చారని ఈ లేబర్ కోడ్‌ల ద్వారా కార్మికులను అధునిక బానిసత్వంలోకి నెట్టే కుట్ర చేశారని దుయ్యబట్టారు. కార్మికుల 8 గంటల పనిని 12 గంటలకు పొడిగించి కార్మికులపై వారికున్న మనువాద భావాజాలాన్ని నిరూపించుకున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. కార్మిక హక్కుల సంక్షేమాన్ని విస్మరించి 2025...26 బడ్జెట్‌లో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేటాయింపులు చేసిందని నేటికి 16లక్షల 35వేల కోట్లు రూపాయలు కార్పొరేట్‌లకు రాయితీలు ఇచ్చారని, సామాజిక తరగతుల సంక్షేమానికి కోతలు పెట్టారని విమర్శించారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు, కార్మిక హక్కులను కాపాడుకునేందుకు జాతీయ కార్మిక సంఘాలు, స్వతంత్ర్య ఫెడరేషన్లు, అసోసియేషన్లు కలిసి మే 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని జిల్లాలో ఉన్న స్కీమ్ వర్కర్లు, సంఘటిత, అసంఘటిత కార్మికులు, ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులందరూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియూ మండల కార్యదర్శి సద్దాం హుస్సేన్, కె రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** కల్లు గీతా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని మంత్రికి గీతా కార్మికులు ఆదివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్‌గౌడ్‌లు మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీతా కార్మికుడికి వృత్తి ఫించన్ తక్షణమే ఇవ్వాలని, టూవిలర్ బైక్‌లు ఇవ్వాలని, అలాగే ఏజెన్సీ లో అనాదిగా కల్లు గీతా వృత్తి చేస్తున్న గీతా కార్మికులకు సేఫ్టీ మోకులు ఇవ్వాలని రద్దు చేసిన సొసైటీలను పునరుద్ధరణ చేసి సంక్షేమ పథకాలు అందించాలని, పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాలు తాడి కార్పొరేషన్ చెక్కులు తక్షణమే విడుదల చేయాలని, తాటి చెట్టుపై నుండి పడిన బాధితులకు ఇచ్చే మెడికల్ సర్టిఫికేట్‌లు సులభతరం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కల్లు గీతా కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, జిల్లా నాయకులు ముసనేపల్లి కుమార్ గౌడ్, కునుర్ అశోక్ గౌడ్, కక్కెర్ల అశోక్ గౌడ్, పుల్లి రమేష్ గౌడ్, బుర్ర జనార్ధన్ గౌడ్, మునిగాల సుధాకర్ గౌడ్, కల్లు గీతా కార్మిక సంఘం మల్లంపల్లి మండల బాధ్యులు శ్రీకాంత్ గౌడ్, బొమ్మెర శ్రీనివాస్ గౌడ్, బండి శ్రీనివాస్, కైరి మొగిలి, మునిగాల శ్రీనివాస్, పున్నం గౌడ్‌తో పాటు 50 మంది గీతా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని విజయవంతం చేయండి

గూడూరుఅంబేద్కర్ కమిటీ చైర్మన్ కత్తి స్వామి



**ప్రజాపక్షం/గూడూరు:** ఈనెల 10 న గూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం విజయవంతం చేయాలని గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్ కమిటి చైర్మన్ కత్తి స్వామి పిలుపు నిచ్చారు.ఆదివారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ అన్ని రాజకీయ పార్టీ నాయకులు కుల సంఘం నాయకులు అనుబంధ సంఘం నాయకలు తో ఏర్పాటు చేసీన విలేకరుల సమావేశంలో అంబేద్కర్ కమిటి చైర్మన్ కత్తి స్వామి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారి వేం నరేందర్ రెడ్డి పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క జాతీయ ఎస్టి కమిషన్ జాటోత్ హుస్సేన్ నాయక్ మానుకోట ఎంపి బలరాంనాయక్ మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి ఎస్టి కోర్పోరేషన్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ అతిరధ మహరధులు హాజరువుతున్నందున పెద్ద ఎత్తున గూడూరు మండల కేంద్రంలోని ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు అన్ని రాజకీయ పార్టీ నాయకులు కుల సంఘంలు అనుబంధ సంఘంలు గ్రామాల నుండి నాయకులు పెద్ద ఏత్తున హాజరై ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో హిందు ఉత్సవ కమిటి చైర్మన్ పింగిలి శ్రీనువాస్ నూకల ఉపెందర్ గోపినాద్ రామ్‌చెందర్ నాయక్ మాల మహానాడు అధ్యక్షుడు సిహెచ్ హరిష్ ప్రవీణ్ రామన్ననాయక్ బోడ ఎల్లయ్య తదితరులు పాల్గోన్నారు.

# గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు దృష్టి పెట్టాలి

**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ మున్సిపల్ లో బిజెపి గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఇప్పటి నుండే దృష్టి సారించాలని సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ స్పష్టం చేశారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ పోలింగ్ బూత్ అధ్యక్షులు, క్రియాశీలక నేతల సమావేశం బిజెపి గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, గజ్వేల్ పట్టణ ప్రభారి, మాజీ జడ్పిటిసి సింగం సత్తయ్య, సీనియర్ నేత యెల్లు రాంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్రం లో ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ప్రస్తుత క్లిష్ట తరుణంలో దేశ సార్వభౌమత్వం, రక్షణకు ప్రధాని నరేంద్ర మోడీ తీసుకుంటున్న చర్యలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా పార్టీ పటిష్టత లక్ష్యంగా తీసుకుంటున్న చర్యలకు సహకరిస్తూ కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు విశ్వసించడం లేదని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజల్లోకి చొచ్చుకు కెళ్లాలని ఆకాంక్షించారు. ఇచ్చిన హామీల అమలులో సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ విఫలం కాగా, ప్రజలను తప్పుదో పట్టిస్తూ డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నట్లు ఆరోపించారు. ఎప్పుడు స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలు జరిగినా సిద్దిపేట జిల్లాలో బిజెపి సత్తా చాటుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి శశిధర్ రెడ్డి, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చేప్యాల వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు పెండ్యాల శ్రీనివాస్, మార్కంట్టి ఏగొండ, ఆలేటి సుమతి తదితరులు పాల్గొన్నారు.



## మెదక్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** మెదక్ పట్టణంలో వివేకానంద పబ్లిక్ స్కూల్ లో చదివిన 150 మంది పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం హైదరాబాద్ లోని లియోని రిసార్ట్స్ ఘనంగా నిర్వహించినారు. ఈ సమ్మేళనం లో విద్యాబుద్ధులు నేర్పిన కేరళ రాష్ట్రం చెందిన టీచర్లను సమ్మేళన సమావేశానికి పిలిచి ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా టీచర్లు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ పాఠశాల మధుర స్మృతులు,జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సతీష్ రావు, రాజలింగం, వెంకటరమణ, అరవింద లావణ్య, శివరామకృష్ణ, అరవింద్, శశిధర్ గౌడ్, శ్యాం ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా మారిన రోడ్డు

**ప్రజాపక్షం/రేగోడు:** రేగోడు మండల కేంద్రంలోని పోచారం గజవాడ మధ్యలో రోడ్డు అధ్వానంగా మారడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు గత సంవత్సరాలు గడుస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు

## టీఎంఓపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దాస జగదీశ్వర్

**ప్రజాపక్షం/గజ్వేల్:** తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా సిద్దిపేట జిల్లా ములుగుకు చెందిన దాస జగదీశ్వర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్ లో నిర్వహించిన సదస్సులో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల జీవన ప్రసాద్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా దాస జగదీశ్వర్ ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మీసేవ వ్యవస్థ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఆపరేటర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన అన్ని చర్యలను రాష్ట్ర కమిటీ ద్వారా కృషి చేస్తానని తెలిపారు. మీసేవ ఆపరేటర్లకు ప్రభుత్వ పరంగా రావాల్సిన సదుపాయాలను కల్పించడంతో పాటు సమస్యలను పరిష్కరించడంలో తన వంతు భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందని చెప్పారు. తనపై ఎంతో నమ్మకంతో వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు జీవన్ ప్రసాద్, సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## భద్రాచల రామయ్య తలంబ్రాల పంపిణీ



**ప్రజాపక్షం/గజ్వేల్:** భద్రాచలం రామయ్య కళ్యాణ తలంబ్రాలను ఆదివారం అమ్మదీపూర్ లో రామ కోటి భక్త సమాజం వ్యవస్థాపకులు రామరాజు భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ తలంబ్రాలు అందజేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా గోటి తలంబ్రాల దీక్షలో పాల్గొనడం భక్తులు పూర్వజన్మ సుకృతంగా భావిస్తుండగా, తలంబ్రాల విశిష్టత, వాటి పవిత్రతను భక్తులకు తెలిపారు. గోటి తలంబ్రాలు దీక్షలో భాగంగా చేపట్టిన కార్యక్రమంలో అమ్మదీపూర్ లో మంచి స్పందన వచ్చినట్లు గుర్తు చేశారు. కాగా భద్రాచల రామయ్య కళ్యాణానికి ఈ ప్రాంత భక్తులు వెళ్లలేకపోయినప్పటికీ, కళ్యాణం అనంతరం తలంబ్రాలను అందించడం పట్ల భక్తులు రామరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. గోటి తలంబ్రాలను అత్యంత భక్తి శ్రద్ధలతో అందుకోగా, వాటి పవిత్రతను కాపాడతామని వివరించారు.

## నూతన కార్యవర్గాన్ని సన్మానించిన కబడ్డీ అసోసియేషన్



**ప్రజాపక్షం/గజ్వేల్:** సిద్దిపేట జిల్లా మరియు గజ్వేల్ ఏరియా కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఆదివారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు సంతోష్ గుప్త ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవదాస్, వెంకటేశ్వర రావు, గజ్వేల్ ఏరియా బాధ్యులు బిక్కుమళ్ళ సంతోష్, సీతా యాదగిరి, జనగామ రాజ గౌడ్ తదితరులు సత్కరించగా, సమస్యల పరిష్కారానికి తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. కాగా సంఘ బాధ్యులు దేవదాస్, వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సభ్యుల ఐక్యమత్యంతో సంఘ భవనాన్ని నిర్మించుకోగా, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకంతో సంఘ బాధ్యతలను అప్పగించినందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## టెన్త్ విద్యార్థులను సన్మానించిన గౌడ సంఘం



**ప్రజాపక్షం/వెల్దుర్తి:** మండల కేంద్రమైన వెల్దుర్తి లో ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వెల్దుర్తి గౌడ సంఘం డాక్టర్ వెంకటయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎల్లమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో వెల్దుర్తి మండల టాపర్ గుంటుకు భావన రెండవ ర్యాంకు సాధించిన అనుమాద్రి చంద్ర వర్ధన్ గౌడ్ మూడవ ర్యాంకు సాధించిన జగ్గా చరణ్ గౌడ్ నాలుగవ ర్యాంకు సాధించిన శివాని లను గౌడ సంఘం పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తేవాలని, ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగ్గా ముత్తా శ్రీనివాస్ గౌడ్, రమేష్ గౌడ్, నరేందర్ గౌడ్, నరసింహులు గౌడ్, బిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత

**ప్రజాపక్షం/గజ్వేల్:** డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డికి ఆదివారం వర్గల్ శ్రీ వేణుగోపాలస్వామి క్షేత్ర నవాహ్నిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మురళీధర్ పంతులు ఆయనకు స్వామివారి ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మోహన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లాలో వర్ష బీభత్సవం



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లాలో ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో గాలిదుమారంతో భారీ వర్షం కురిసింది. పట్టణంలో కురిసన వర్షానికి ప్రధాన రోడ్లు జలమైనాయి. ఈదురుగాలులు, గాలి దుమారాలకు పట్టణంలో పలు ప్రాంతాలో రేకులు షెడ్ల నుండి రేకులు గాలికి లేచిపోయాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆకాల వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. బలంగా వేగంగా వీచిన గాలి దుమారానికి దుద్దేడ టోల్ గేట్ వద్ద షెడ్డు కూలిపోయింది. దీంతో ట్రాఫిక్ స్థంబించి పోయి వాహనాలు నిలిచిపోయాయి. జిల్లాలోని దుల్మిట్ట, నంగునూరు, కొండపాక,కుకునూర్‌పల్లి, జగదేవ్‌పూర్, ములుగు,వర్గల్, గజ్వేల్, అక్కన్నపేట, కోహెడ, చిన్నకోడురు, సిద్దిపేట రూరల్, అర్బన్ మండలల్లో అకాల వర్షానికి ధాన్యం తడిసి కుప్పయింది. పలు ప్రాంతాలో అకాల వర్షానికి ధాన్యం కొట్టుకపోయింది. చేతికి వచ్చిన పంట తడిసి ముద్దవటంతో వర్షానికి కొట్టుకపోవటంతో అన్నాదాతలు తీవ్ర ఆందోళనతో కన్నీటి పర్యాంతమైనారు. తీవ్రంగా నష్టపోయిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు. పలుప్రాంతాలో ఈదురుగాలులకు చెట్లు కూలీపోవటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొన్ని గ్రామాలో బలమైన గాలులకు విద్యుత్ స్థంబాలు సైతం నేలకూలాయి. దద్దేడ టోల్‌గేట్ వద్ద నేలమట్టమైన షెడ్లను తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేయటంతో రాజీవ్ రాహాదారిపై యదావిధిగా వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి.

సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటిలో తడిసిన ధాన్యాన్ని మాజీ మార్కెట్ కమటి చైర్మన్ మచ్చ వేణుగోపాల్‌రెడ్డి సందర్శించి బాధిత రైతులను ఓదార్చారు. తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ‘రాజీవ్ యువ వికాసం’ జోష్

**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్:**నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వం ‘రాజీవ్ యువ వికాసం’పథకం ప్రవేశపెట్టింది. గత నెలంతా దరఖాస్తులు స్వీకరించింది. ఈనెల 5వ తేదీ సోమవారం నుంచి (నేటి నుండి) కాగజ్‌నగర్ ఎంపిడిఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు.ఈ నెల 5 నుంచి 14వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను పరిశీలించనున్నారు. యూనిట్ విలువ రూ. 5 లక్షలు ఉండటంతో యువకుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. ఒక్కో యూనిట్‌ను రూ. 5 లక్షలకు పరిమితం చేశారు. దీని ద్వారా తమకు ఉపాధి మార్గం లభిస్తుందని పలువురు ఆశ పడుతున్నారు. అయితే రూ. 5 లక్షల లోపు ఉన్న యూనిట్ నెలకొల్పే వారు ఆయా సామాజిక వర్గం కేటరిగిలో ఎంత మంది దరఖాస్తు చేసుకున్నారో పరిశీలించి ఆ యూనిట్ వల్ల ప్రయోజనాలు అంచనా వేసి బ్యాంకర్ రుణం ఇచ్చేందుకు సంసిద్ధతను వ్యక్తం చేస్తామంటున్నారు. ఒకే రకమైన యూనిట్‌కు ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుంటే కూడా అందరికీ అదే యూనిట్ వర్తింప జేసే అవకాశం ఉండదు. సామాజిక వర్గాల వారిగా కూడా ఒకే యూనిట్‌ను ఎక్కువ మంది నుంచి దరఖాస్తు చేసినా లభించడం కష్టమేనంటున్నారు. గత ప్రభుత్వం వ్యక్తిగత రుణాల పరిమితి రూ. లక్షల వరకు పరిమితం చేయగా ఈనెల ప్రభుత్వం యూనిట్‌ను రూ. 5 లక్షల వరకు నిర్ణయించారు. దీంతో దరఖాస్తు ల వెల్లువ సాగింది.

**గ్రామాల వారిగా ఇంటర్వ్యూ తేదిన వివరాలు..**

ఈ నెల 5వ తేదీన అందవెల్లి, అంకుసాపూర్, బారెగూడ, 6న అన్‌కోడ, భట్టుపల్లి, 7వ తేదీన బోడెపల్లి, బురుదగూడెం , ఎన్‌జిఓస్ కాలనీ, గన్నారం, 8వ తేదీన చింతగూడ, కోయవాగు, 9న ఈస్‌గాం, జగన్నాథ్‌పూర్, కడంబా, కొత్త సార్సాల, 12న కోసిని, లైన్‌గూడ, మాలిని, మోసం, 13న నాగంపేట్, నజ్రూల్‌నగర్, దుర్గానగర్, రాంనగర్, బసంతినగర్, రాస్పల్లి, రేగులగూడ, 14న వల్లకొండ, వంజిని గ్రామాల దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. కాగజ్‌నగర్ మండలంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ , ఇబిసి/ఇడబ్ల్యూఎస్ లబ్ధిదారులు యూనిట్లు మంజూరు కొరకు 2478 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు ఎంపిడిఓ కోట ప్రసాద్ తెలిపారు.

**ఇంటర్వ్యూలకు హాజరు కావాలి: కోట ప్రసాద్, ఎంపిడిఓ, కాగజ్‌నగర్**

కాగజ్‌నగర్ మండలంలో రా జీవ్ యువ వికాసం పథకం కోసం దరఖాస్తు చేసుకు న్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ , ఇబిసి/ఇడబ్ల్యూఎస్ దరఖాస్తులు దారులు ఇంటర్వ్యూలకు తప్పక హాజరు కావాలి. గ్రామాల వారిగా ఈనెల 5 నుంచి 14వ తేదీ వరకు ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 11 గం టల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంటర్వ్యూలు సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుంది. దరఖా స్తు దారులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలి.

(మొదటిపేజీ తరువాయి)

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆదివారం నీటిని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కుడి కాలువ కు నీటిని విడుదల చేయడం జరిగిందని వెల్లడించారు. మల్కపేట రిజర్వాయర్ కుడికాలువ ద్వారా వేములవాడ నియోజకవర్గంలోని 12 గ్రామాలకు సాగు నీరు అందనుందని విప్ వెల్లడించారు. ప్యాకేజి లైన్‌లో భాగంగా మల్కపేట రిజర్వాయర్ కుడికాలువ ద్వారా కోనరావుపేట మండలం మల్కపేట, కనగర్తి, నాగారం, పల్లిమక్త, సుద్దాల, రామన్నపేట, మారుపాక వరకు నీటిని విడుదల చేశామని తెలిపారు. మల్కపేట కుడి కాలువకు 250క్యూసెక్కులు విడుదల చేశామని, దాదాపు 8వేల ఎకరాలకు సాగునీరు, అలాగే ఆయా గ్రామాలకు తాగునీరు అందుతుందని వివరించారు. భూనిర్వాసితులకు నష్టపరిహారం అందజేసి కాలువ పనులు ప్రారంభం చేసినీటిని విడుదల చేశామని తెలిపారు. ఎడమ కాలువ కోసం ఇప్పటి వరకు 70 ఎకరాల భూమిని సేకరించడం జరిగిందని మరో 70 ఎకరాల భూసేకరణ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ధరణి చట్టంతో రైతులు చాలా ఇబ్బంది పడ్డారని వాటిని పరిష్కరించేందుకే భూ భారతి చట్టం అమలు చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు కచ్చకాయల ఎల్లయ్య, రొండి రాజు, చెలుకల తిరుపతి, వైస్ చైర్మన్ ప్రభాకర్, మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి అమరేందర్ రెడ్డి, ఈఈ కిషోర్, డీఈలు సత్యనారాయణ, వినోద్, శ్రీనివాస్, సురేష్, నీటిపారుదల శాఖ అధికారులు డిఆర్‌డివో శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## దళితుల హక్కులకోసం పోరాటం

**ప్రజాపక్షం /ధర్మపురి :**డా. అంబేద్కర్ ఆశయ సాధనే ధ్యేయంగా దళితుల ఐక్యతను కొనసాగిస్తూ దళితుల హక్కుల కోసం పోరాటం చేయాలని దళిత సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పారెపల్లి రాజమల్లయ్య పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం పెద్ద నక్కలపేట లో ఆదివారం డా. బిఆర్. అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ ఏర్పాటు చేయగా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజమల్లయ్య హజరయ్యారు. కార్యక్రమ అధ్యక్షులుగా దుర్గం అంజన్న వ్యవహరించగా దళిత సంఘాల సీనియర్ నాయకుడు రాయల రవికుమార్, జిల్లా కార్మిక సంఘాల సమాఖ్య కన్వీనర్ ముడుగం రాజలింగు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన గ్రామ శాఖ కమిటీలో అధ్యక్షుడిగా గంజాయి శివకుమార్, ఉపాధ్యాక్షులుగాకృష్ణ, ముడుగం రాజలింగు, ప్రధాన కార్యదర్శిగా అట్కాపురం రాజు ఎన్నికయ్యా రు.

## జాతర ఉత్సవాలలో పాల్గొన్న జువ్వాడి

**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు ఉత్సవాలలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నేరేళ్ళ దేవేందర్, వ్యవసామ మార్కెట్ కమిటీ ఉపాధ్యాక్షుడు ఎల్లాల వెంకట్ రెడ్డి, టిపిసిసి సోషల్‌మీడియా కన్వీనర్ కట్ట మనోజ్, బుస రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలు

**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం పుట్నూర్ గ్రామంలో పోచమ్మ బోనాల ఉత్సవాలు ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి. మహిళలు ఇంటి నుంచి బోనం ఎత్తి ఊరేగింపుగా అమ్మవారి గుడి వద్దకు చేరుకొని పూజలు చేశారు. బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి, మక్కన్‌సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. బోనం ఎత్తి అమ్మవారికి పూజలు చేశారు.పాలకుర్తి మాజీ ఎంపిపిగంగాధరి రమేష్‌గౌడ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కుంటాల మండలంలో భూభారతి పైలట్ ప్రాజెక్ట్..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**భారతి నూతన రెవెన్యూ చట్టం అమలులో భాగంగా కుంటాల మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు మండలంలోని 16 గ్రామాల్లో ఈ నెల 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిచనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు మూడు ప్రత్యేక బృందాలను నియమించామని తెలిపారు.భూములకు సంబంధించిన సమస్యలు,పాత రికార్డుల సమస్యలు,పేరుమార్పులు వంటి అంశాలను స్థానిక ప్రజలు ఈ సదస్సుల్లో దరఖాస్తుల రూపంలో ఇవ్వొచ్చని సూచించారు.ప్రతి రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.జూన్2వ తేదీ వరకు పైలట్ ప్రాజెక్ట్ కింద అందిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు



నిరంతరం కృషి చేయాలని,అవసరమైన కార్యాచరణను వేగంగాపూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.భూభారతి అమలుతో ప్రజలకు తక్షణ సత్వర సేవలు అందేలా చర్యలు చేపడతామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆలయ ఉద్యోగుల వేతనాలు పెంపు

**ప్రజాపక్షం / ధర్మపురి:** ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవాలయంలో ఔట్‌సోర్సింగ్, ఒప్పంద పద్ధతిపై పని చేస్తున్న ఉద్యోగుల వేతనాలు పెరిగాయి. ఈ మేరకు నలుగురు ఒప్పంద ఉద్యోగులకు రూ.లు 15వేలు చొప్పున, అదే విధంగా ఔట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.లు 12వేలు వేతనంగా అందుకోనున్నారు. గతంలో చాలా ఏళ్లుగా రూ.లు 5వేల నుండి రూ.లు 8500రూ.లు జీతాలు ఉండగా, ఆలయ ఉద్యోగులు తమ ఆర్థిక ఇబ్బందులను పేర్కొంటూ వేతనాల పెంపుపై ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. విప్ అడ్లూరి దేవాదాయ శాఖ కమిషనర్‌తో మాట్లాడడంతో వేతనాలు పెంచేలా ఉత్తర్వులుజారీ అయ్యాయి. పెరిగిన జీతాల పత్రాలను ఆదివారం ఎమ్మెల్యే ఆలయ ఉద్యోగులకు అందజేశారు. జీతాల పెంపులో ప్రత్యేక చొరవ తీసుకున్న విప్ లక్ష్మ ణ్ కుమార్‌కు ట్రస్ట్ బోర్డు



చైర్మన్ జక్కు రవీందర్, సభ్యులు, ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి సంకటాల శ్రీనివాస్, సూపరిండెంటెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, నాయకులు వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, జె. సుముఖ్, వి. లక్ష్మ ణ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌ఎస్‌ఆర్ విద్యార్థుల ఆత్మీయ కలయిక..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**నిర్మల్ పట్టణంలో ఎస్‌ఎస్‌ఆర్ కళాశాలకు చెందిన విద్యార్థులు 200102 సంవత్సరానికి చెందిన బ్యాచ్ ఆదివారం రోజున ఆత్మీయ కలయిక పంచుకున్నారు.కళాశాలలో నాటి తీపి జ్ఞాపకాలను మధురమైన అనుభూతులుగా చెప్పుకుంటూ అనేక విషయాలను గుర్తు చేసుకుంటూ 22 సంవత్సరాల తర్వాత వెనక్కి వెళ్లిపోయి తమ గురువులతో కలవడం ఎంతో ఆనందం ఉందని,వారి అనుభవాలను పంచుకున్నారు.ఇది చిరస్మరణీయ జ్ఞాపకంగా గుర్తుపెట్టుకుందామని మాటల్లో చెప్పలేనంత ఆనందాన్ని పంచకున్నారు.2027వ సంవత్సరంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తర్వాత అందరం మళ్ళీ ఆత్మీయ సమ్మేళన నిర్వహించుకోవాలని,అప్పటివరకు అందరము ఆనందంగా గడపాలని అదే విధంగా గురువులకు కూడా ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరుకున్నారు.గురువులు బోధించిన జ్ఞాపకాలే ఈరోజు ఈ స్థాయికి తీసుకొచ్చాయని గురువులన ఎప్పటికీ మర్చిపోలేము అని అన్నారు.

## ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా లశెట్టి మహేష్

**ప్రజాపక్షం/ధర్మపురి:**జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా లశెట్టి మహేష్ ఎన్నికయ్యారు. ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌హెచ్ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్ష స్థానానికి మహేష్ ఎడ్ల భూమన్న పోటీపడ్డారు. మొత్తం 99 ఓట్లకు గాను మహేష్‌కు 93 ఓట్లు రాగా భూమన్నకు 6ఓట్లు మాత్రమే పడ్డాయి. యూనియన్ అధ్యక్షలుగా ఏడవసారి ఎన్నికైన మహేష్‌ను అసోసియేషన్ సభ్యులు అభినందించారు. అధ్యక్షుడితో పాటు ఉపాధ్యాక్షులుగా సంపంగి రవి, కోశాధికారిగా అయ్యోరి లక్ష్మి నర్సయ్య ఎన్నికయ్యారు.

## నీరు గారిన మొక్కల లక్ష్యం...?

### జిల్లా వ్యాప్తంగా 37 లక్షల పైగా లక్ష్యం...!!

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:**రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవం పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టింది.మొదటి దశ 37 లక్షల పైగా కాగా మొక్కల లక్ష్యం కాగా ఇప్పటివరకు లక్ష్యం పూర్తికాక,పెట్టిన మొక్కలను సంరక్షించే బాధ్యతను విస్మరించారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.మొక్కలు మాత్రం కానరావటం లేదు.ఇతర శాఖలు కూడా లక్ష్యం పూర్తి చేయలేదని విమర్శలు లేకపోలేదు.నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 37 లక్షల మొక్కలు నాటేందుకు టార్గెట్ ఇచ్చారు.స్వచ్ఛదనం పచ్చదనం పేరుతో గ్రామాల్లో కార్యక్రమం చేపట్టారు.గత ప్రభుత్వం హయాంలో హరితహారం కార్యక్రమం పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం వన మహోత్సవం పేరుతో మొక్కల నాటే కార్యక్రమం చేపట్టింది.ఎదుద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం అధికారులు,ఉద్యోగుల నిర్లక్ష్యంతో అబాసు పాటౌతుందని పలువురు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ లక్ష్యాన్ని,మంచి ఉద్దేశాన్ని నీరు గార్చటమేకాక,అడపా దడపా,అక్కడక్కడ నాటిన మొక్కలకు సైతం రక్షణ చర్యలు తీసుకోక పోవటం సరైంది కాదని పలువురు విమర్శిస్తున్నారు.గత ప్రభుత్వంలో మాదిరిగానే కాగితాలో కనిపించే మొక్కలు,నేటి ప్రభుత్వంలో కూడా చేస్తున్నట్లు కనిపిస్తుంది.మొక్కలు నాటటం ఫోటోలకే పరిమితమౌతున్నారు.ప్రణాళిక బద్ధంగా మొక్కలు నాటటం ఇంకెప్పుడు పెద్ద పెద్ద చెట్ల క్రింద,విద్యుత్ స్తంభాల తీగల క్రింద మొక్కలు నాటటం కొనసాగుతూనే ఉంది.కోట్ల రూపాయల నిధులు వృధా పల్లె ప్రకృతి వనాలు సైతం చాలా గ్రామాల్లో ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు.చెల్లిస్తారు.నాటిన మొక్కలను మొక్కలకు ఒక వాచర్ నియమించి రోజుకు 300 రూపాయల ఖర్చు ఇస్తున్నారు.ప్రభుత్వం ఒక్కో మొక్కకు 100 రూపాయల నుంచి 150 రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు వినికిడి.ఇంత చేసినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం,ఉద్యోగుల పర్యవేక్షణ పట్టించుకోక పోవడం వంటి లోపాల కారణంగా నాటిన మొక్కల మాయమైపోతున్నాయి.ఇప్పటికైనా అధికారులు మొక్కల రక్షణకు సమగ్ర చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.వివిధ శాఖలకు మొక్కలు నాటే బాధ్యత కాపాడేందుకు ప్రతి నాలుగు వందల టార్గెట్ ఉన్నా ఆయా శాఖలకు తెలిసినట్టు కూడా లేదని పలువురు ఆయా శాఖలకు తెలిసినట్టు కూడా లేదని పలువురు ఆరోపిస్తున్నారు.గ్రామ పంచాయతీలకు మొక్కల పెంపకం ఏర్పాటుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.గ్రామాల్లో అంతర్గత రహదారుల,ప్రధాన రహదారుల ఇరు ప్రక్కల,ఖాళీ ప్రదేశాలలో,ప్రభుత్వ కార్యాలయాలు,నివాస ప్రదేశ ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటే కార్యక్రమం అందరికీ తెలిసిందే,మొక్కలు నాటేందుకు ఒక్కో గొయ్యికి సూమారు 72 రూపాయలు వరకు చెల్లిస్తుంది.ఇతర చర్యలకు 24 రూపాయల వరకు చెల్లిస్తారు.నాటిన మొక్కలను కాపాడేందుకు ప్రతి నాలుగు వందల మొక్కలకు ఒక వాచర్ నియమించి రోజుకు 300 రూపాయల ఖర్చు ఇస్తున్నారు.ప్రభుత్వం ఒక్కో మొక్కకు 100 రూపాయల నుంచి 150 రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు వినికిడి.ఇంత చేసినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం,ఉద్యోగుల పర్యవేక్షణ పట్టించుకోక పోవడం వంటి లోపాల కారణంగా నాటిన మొక్కలు మాయమైపోతున్నాయి.ఇప్పటికైనా అధికారులు మొక్కల రక్షణకు సమగ్ర చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.